## మిర్యాలగూడ అభివృద్ధిలో గంగాధర్ పాత్ర మరువలేనిది

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



తిరునగరు గంగాధర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, జనవరి 27 : మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి తిరునగరు గంగాధర్ పాత్ర మరువలేనిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. స్వాతంత్ర సమర యోధుడు, మాజీ సైనికుడు దివంగత తిరునగరు గంగాధర్ 4వ వర్ధంతిని శనివారం పట్టణంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజీవ్‌చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల ఆదరాభిమానులను చూరగొన్న గొప్ప నాయకుడు గంగాధర్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మెరుగు రోశయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, మగ్దూంపాషా, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

● డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్

నకిరేకల్ : ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్న డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్

నకిరేకల్, జనవరి 27 : ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ సూచించారు. నకిరేకల్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ ఎరువుల దుకాణ యజమానులు తమ ఎరువులను ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలను జరపాలన్నారు. ఎప్పటికప్పుడు నిలువలను సరిచేసుకోవాలని వారిని ఆదేశించారు. ఈ-పాస్ మిషన్ విలువలను, ఫిజికల్ స్టాక్స్ సరిచూసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలు చేయాలని ఎరువుల డీలర్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఏఓ డి. మల్లేశ్, ఏఈఓలు లింగయ్య, ఇదయ్‌తుల్లా ఉన్నారు.

## రైస్ మిల్లులు తనిఖీ

త్రిపురారం, జనవరి 27: మండలంలోని సత్యనారాయణపురంలో సత్యసాయి రైస్ ఇండస్ట్రీస్, త్రిపురారంలోని వెంకటసాయి రైస్ ఇండస్ట్రీస్‌ను తాసీల్దార్ గాజుల ప్రమీల శనివారం తనిఖీ చేశారు. ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ బియ్యం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అతి త్వరగా పంపించాలన్నారు. అలాగే త్రిపురారం, అల్వాల్‌పాడు గ్రామాల్లో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఆమె వెంట చందు, సైదులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండలాధ్యక్షుడిగా కరుణాకర్

నిడమనూరు, జనవరి 27 : ఎమ్మార్పీఎస్‌టీఎస్ నిడమనూరు మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఇంజమూరి కరుణాకర్ నియమితులయ్యారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో అధ్యక్షుడిగా కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గా తరి వెంకన్నను ఎన్నుకున్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖలో అక్రమాలపై వెలికి తీయాలని వినతి

నల్లగొండ, జనవరి 27: సాంఘిక సంక్షేమ శాఖలో జరుగుతున్న అక్రమాలు వెలికి తీయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కత్తుల విక్రమ్ శుక్రవారం జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వెల్ఫేర్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ ఉద్యోగి అనేక అక్రమాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్స్ వారి ఖాతాల్లో జమ చేయకుండా ఇతరుల ఖాతాల్లో జమ చేసి ఆయనే డ్రా చేసుకున్నాడని, హాస్టళ్లకు కుక్కర్లు సరఫరా చేయకుండా ఆ డబ్బులు ఆయనే తీసుకున్నాడని విన్నవించారు.

ఆయన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## 31లోగా రైతులు ఈకేవైసీ నమోదు చేయించాలి

చందంపేట, జనవరి 27 : రేషన్‌కార్డుదారులు ఈనెల 31లోగా ఈకేవైసీ చేయించుకోవాలని చందంపేట తాసీల్దార్ రాములు కోరారు. మండలకేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చందంపేట మండలంలో 34 రేషన్ దుకాణాలు ఉన్నాయని, ఆయా రేషన్ దుకాణాల పరిధిలోని రేషన్ కార్డులో పేరు నమోదై ఉన్న కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో రేషన్‌కార్డు నుంచి పేరు తొలగించబడుతుందని పేర్కొన్నారు.

చందంపేట మండలంలో ఇప్పటి వరకు 40 శాతం ఈకేవైసీ నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు అవగాహన కల్పించి త్వరగా ఈకేవైసీ నమోదు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323056

**PLOT FOR SALE**

★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామ పంచాయతీ ధృవీకరణ ఉన్నది. కావాల్సినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-319425

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

**LOST**

★I, S.MOHD KASIM, S/o. S.G. Ghouse Mohiuddin, R/o. H.No. 37-21/354, Neredmet, Defence Colony, Malkajgiri Dist., Medchal-Malkajgiri, T.S. On 09-01-2024, Lost the Original Sale Deed Doc.No. 4004/2008, Dt: 28-07-2008, Regd. SRO Bibi Nagar, while travelling in Bus from Kothagudem to Pochampally (V), Nalgonda Dist. It was not traced out inspite of best efforts put in. Finder may plz. Contact: 9000901927, 9849357885.
NT-319704

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# కుటుంబ న్యాయస్థానం ప్రారంభం

కుటుంబ కోర్టు ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి

రామగిరి, జనవరి 27: నల్లగొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో కొత్తభవనంలో ఏర్పాటుచేసిన కుటుంబ న్యాయస్థానం హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి డాక్టర్ జి.రాధారాణి శనివారం ప్రారంభించారు. అనంతరం జ్యూడిషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతకు ముందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, న్యాయమూర్తులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆమెను న్యాయమూర్తులు సన్మానించారు. అలాగే న్యాయశాఖ ఉద్యోగుల క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి తిరుపతి, కుటుంబ న్యాయస్థానం జడ్జి దుర్గాప్రసాద్, ఐదో అదనపు జడ్జి జి.వేణు, జిల్లా పరిపాలన అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి వీరబాబు, నేతి రఘుపతి పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

● తిప్పర్తి మండల సమావేశంలో జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి మండలపరిషత్ కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి

తిప్పర్తి, జనవరి 27: వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి సూచించారు. ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజుల్లో సర్పంచులు పదవి కాలం ముగియనుండడంతో ప్రత్యేకాధికారుల పాలన వస్తుందని అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. లొ ఓల్టేజీ సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో డిస్టిబ్యూటరిల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతు బంధు డబ్బులు ఫిబ్రవరి చివరి వరకు జమ అవుతాయని రైతులు అపోహలు పెట్టుకొరాదన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుంటే చర్యలు తీసుకొవాలని విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు.

### సర్పంచులకు సన్మానం

సర్పంచుల పదవీ కాలం ఈ వారం ముగుస్తుండడంతో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులను జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మితో కలిసి శాలు వా, మెమోంటోతో సన్మానించారు.

కార్యక్రమాల్లో ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సీడీపీఓ తూముల నిర్మల, ఎంఈఓ అరుంధతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ

నకిరేకల్, జనవరి 27: మండలకేంద్రంలోని గురుకుల మైనార్టీ పాఠశాలను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల వసతి గదులు, మధ్యాహ్న భోజన అమలు తీరుపై విద్యార్థులతో చర్చించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాళ్ ఉన్నారు.

## 30న చందంపేట మండల సమావేశం

చందంపేట, జనవరి 27 : చందంపేట మండల సర్వసభ్య సమావేశం ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాములునాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉదయం 11 గంటలకు ఎంపీపీ పార్వతి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కోరారు. సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు : మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య

త్రిపురారం, జనవరి 27 : పనుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రుల ఓటర్ లిస్టును వెంటనే ఆన్‌లైన్ చేయాలని, అలాగే భూములకు సంబంధించిన దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. నూతన గ్రామపంచాయతీల్లో రేషన్ దుకాణాలకు సంబంధించిన వివరాలు పంపాలని, మండలంలో మొత్తం ఐదు రేషన్‌షాపులు ఖాళీగా ఉన్నాయని, మూడు రేషన్ షాపులకు సంబంధించిన డీలర్లు చనిపోవడం జరిగిందని, ఆవిషయాలను త్వరగా ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి చేయాలన్నారు. రైతులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ గాజుల ప్రమీల, డీటీ గాదె సైదులు, ఆర్ఐలు పాల్గొన్నారు.

### పాస్ పుస్తకాలు ఇప్పించాలని ఆర్డీఓకు వనతి

అంజనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాల్తీతండాకు చెందిన రైతులు తమ భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందించాలని ఆర్డీఓ చెన్నయ్యకు శనివారం వినతి పత్రం అందజేశారు. అంజనపల్లి రెవెన్యూ శివారులో సర్వే నెం.335లో ఎప్పటి నుంచో డీ ఫామ్ పట్టా పొంది ఉన్నామని, 48 మంది రైతులకు 99.36ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా 38 మంది రైతులకే పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని, మిగిలిన పది మందికి కూడా పట్టాలు అందించాలని, ఇందుకోసం పలుమార్లు కలెక్టర్ కార్యాలయానికి కూడా వెళ్లి వచ్చామని, తమ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓ చెన్నయ్యను కోరారు. రికార్డులను పరిశీలించి తగిన నివేదికను అతి త్వరలో పంపించాలని తాసీల్దార్ ప్రమీలకు ఆర్డీఓ సూచించారు.

### పట్టభద్రులు దరఖాస్తులు చేసుకోవాలి

వేములపల్లి : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ స్థానానికి జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు 31-10-2020 వరకు పట్టా పొందిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. స్థానిక కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. దరఖాస్తును వచ్చే నెల 6వరకు కార్యాలయంలో సమర్పించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, డీటీ నిర్మలా దేవి, సిబ్బంది ఉన్నారు.

## భరత పౌర శతకం పుస్తకం ఆవిష్కరణ

రామగిరి, జనవరి 27: ప్రముఖ కవి గోశిక నరసయ్య రచించిన భరత పౌర శతకం పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. నల్లగొండలోని రెడ్‌క్రాస్ భవనంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య పలువురు కవులు, రచయితలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. శతకాలు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త అలుగుబెల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సరళమైన భాషలో విద్యార్థుల స్థాయికి తగ్గ పద్యాలు ఈ శతకంలో ఉన్నాయన్నారు. సృజన సాహితీ వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ లింగనబోయిన లేఖానంద స్వామి, కోమటి మధుసూదన్, మేరెడ్డి యాదగిరిరెడ్డి, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ చింతోజు మల్లికార్జున్, బండారు శంకర్, ప్రముఖ పర్యావరణ వేత్త సురేశ్ గుప్తా, న్యాయవాది భీమార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## హాలియా సీఐ గాంధీ నాయక్ బదిలీ

హాలియా, జనవరి 27 : హాలియా సీఐ గాంధీనాయక్ మహబూబ్‌నగర్ రూరల్‌కు బదిలీ అయ్యారు. గత శాసన సభ ఎన్నికలకు ముందు మహబూబ్‌నగర్ నుంచి హాలియాకు ఆయన బదిలీపై వచ్చారు. తిరిగి మరల ఆయన మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఒకటి, రెండు రోజుల్లో హాలియాకు కొత్త సీఐ రానున్నారు.

## మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు వీఆర్‌కు అటాచ్

మిర్యాలగూడ రూరల్, జనవరి 27: మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా పని చేస్తున్న దోరెపల్లి నర్సింహులును శనివారం నల్లగొండ వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. కాగా సూర్యాపేట జిల్లాలో వీఆర్‌లో ఉన్న సతీశ్ రూరల్ ఎస్ఐగా బదిలీపై వచ్చినట్లు తెలిసింది.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

మిర్యాలగూడ రూరల్, జనవరి 27 : నిలిపి ఉన్న వాహనాల్లో విలువైన వస్తువులను ఎత్తుకెళ్తున్న అంతర్రాష్ట్ర దొంగను మిర్యాలగూడ రూరల్ పోలీసులు శనివారం రిమాండ్‌కు తరలించారు. రూరల్ ఎస్ఐ దోరెపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కప్పరాల తిప్ప గ్రామానికి చెందిన తుపాకులు హనుక్కమార్ 2023 సెప్టెంబర్ 13న దామరచర్ల మండల కేంద్రంలో గ్రాండ్‌శ్రీ హోటల్ ఎదుట నిలిపి ఉంచిన కారులోఅద్దాలు పగులగొట్టి రూ.4.74 లక్షలు ఎత్తుకెళ్లాడు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే హనూక్‌కుమార్ శనివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో పార్కు చేసిన బైక్‌ను చోరీ చేసి గుంటూరు వైపు వెళ్తుండగా రూరల్ పోలీసులు అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై తనిఖీ చేస్తుండగా అనుమానంతో పట్టుకుని విచారణ చేపట్టారు. విచారణలో దామరచర్ల కారులో నుంచి డబ్బుల బ్యాగును దొంగిలించిట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిని మిర్యాలగూడ కోర్టులో హాజరు పరిచారు.

## లయోలా టెక్నో స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

చిట్యాల : విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

చిట్యాల, జనవరి 27 : చిట్యాల పట్టణంలోని లయోలా టెక్నో స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు, అధికారులు పాత్రల్లో ప్రతిభను కనబరిచారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, పాఠశాల చైర్మన్ ఎన్ఎఫ్ సుందర్ రాజు, ప్రిన్సిపల్ ఎండీ జమీరుద్దీన్, డైరెక్టర్లు కిరణ్, వెంకన్న, శ్రవణ్ పాల్గొన్నారు.

## శాలిలింగోటంలో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విశ్రాంత డీఎస్పీ ధనుంజయ్యగౌడ్

శాలిగౌరారం, జనవరి 27 :మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ అనబత్తుల రాధాకృష్ణమూర్తి తన తల్లిదండ్రులు అనబత్తుల వీరయ్య-అనసూయ జ్ఞాపకార్థం రూ.5లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దానిని విశ్రాంత డీఎస్పీ బండారు ధనుంజయ్యగౌడ్, సర్పంచ్ పాక మౌనికతో కలిసి శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందించిన దాతలను సన్మానించారు. ఎంపీటీసీ పాక రాములు, బండారు వేణు, కవిత, లోడే సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

స్వప్న కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 27 : కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గంగుల స్వప్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆమెకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉంది. దాంతో ఆమె కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల పార్టీ బీమా చెక్కును శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామచర్ల జడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, చింతపల్లి సర్పంచ్ బానోవత్ లలితాసక్రూనాయక్, నాయకులు ప్రకాశ్‌నాయక్, భిక్షంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, షేక్ ఫయాజ్, చెన్ను రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీపనులపై 29న ఓపెన్ ఫోరం

మిర్యాలగూడ రూరల్, జనవరి 27 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ఈ నెల 29న సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. శనివారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2022 మార్చి నుంచి 2023 మార్చి వరకు మండలంలో 46 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, కూలీలకు చెల్లించి వేతనాల పై ఈనెల 18 నుంచి సోషల్ ఆడిట్ జరుగుతుందని, 28న సోషల్ ఆడిట్ పూర్తివుతుందన్నారు. కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.3,86,40,650 నిధులు ఖర్చు చేసినట్లు వెలడించారు. అందులో రూ.3,42,07,154 ఉపాధి పనులు, కూలీల వేతనాలు, మిగిలిన రూ.44,33,496 నిధులను మెటీరియల్‌కు చెల్లించినట్లు తెలిపారు. ఈ పథకంలో చేపట్టిన పనులు, ఆర్థిక లావాదేవీలపై ఓపెన్ ఫోరం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

అందుకు ఉపాధి హామీ గ్రామ ఫీల్డ్ అస్సిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టీసీలు, ఈసీ అందరూ ఓపెన్ ఫోరానికి హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ మాచర్ల కళావతి, ఎంపీఓ వీరారెడ్డి, సూపరిటెండెంట్ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

## డాక్టర్ కూరెళ్లకు పద్మశ్రీపై హర్షం

డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులను సన్మానిస్తున్న పెందోట సోము

నార్కట్‌పల్లి/ రామగిరి , జనవరి 27: స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ గౌరవ సలహాదారుడు, సహజ కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షనీయమని వీరబ్రహ్మేంద్ర స్వామి లయ వ్యవస్థాపకుడు పెందోట సోము అన్నారు. రామన్నపేట మండలం వెల్లంకిలోని కూరెళ్ల నివాసంలో శనివారం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూరెళ్ల నర్మద, బేతోజు సత్యనారాయణ, నాగార్జున సత్యనారాయణ చారి, కోట శ్రీనివాస్, శశిధర్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

● డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

శాలిగౌరారం, జనవరి 27: ఇసుక అక్రమ రవాణా కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ డీస్పీ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ పరీవాహక ప్రాం తాల నుంచి అక్రమ ఇసుక రవాణా సాగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా క్రైమ్ రేట్ చాలా వరకు తగ్గిందన్నారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాన్ని, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఐ రాఘవరావు, శాలిగౌరారం ఎస్ఐ సతీశ్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 27 : రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వర కు గొల్లగూడ పెద్దబండ, కలెక్టర్‌ఆఫీస్, మిర్యాలగూడ రోడ్డు, శాంతినగర్, హైదర్‌ఖాన్ గూడ, ఆర్టీసీకాలనీ, సతీశ్‌నగర్, బస్టాండ్, బోయవాడ తదితర ప్రాంతాల్లో పరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

## 29న అంతర్ముఖ యోగా శిక్షణ

చిట్యాల, జనవరి 27: చిట్యాలలోని వీజీఎస్ గార్డెన్స్‌లో 29, 30 తేదీల్లో ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు కుర్రె రవి, కూరెళ్ల యాదయ్య, రేగొండ వేణు మాధవ్, సాల్వేరు బాలరాజు తెలిపారు. భిక్షమయ్య గురూజీ ఆధ్వర్యంలో 29న అంతర్ముఖ యోగా శిక్షణ, 30న మహిళ వ్యక్తిత్వ యోగా శిక్షణ జరుగుతుందని కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని వారు కోరారు

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం